VISALAANDHRA VIJAYAWADA Phone No. 570

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

7 సంపుటి | విజయవాడ • మార్చి 12 1959 • గురువారం | సంచిక 349

నవభారత నిర్మాణంలో సోవియట్ సాయానికి నెహ్రూ ప్రశంస

బొంబాయిలో సాంకేతిక విద్యాలయానికి శంకు స్థాపన

మనదేశంలో సాంకేతిక నిపుణులను తరిఫీదు చేస్తున్నందుకు అభినందన

బొంబాయి, మార్చి 10

నవ భారత నిర్మాణానికి సోవియట్ చేస్తున్న సహాయాన్ని, ముఖ్యంగా మనదేశంలో సాంకేతికనిపుణులను తయారు చేసేందుకు సాయం చేస్తున్న దానిని భారత ప్రధాని నెహ్రూ నేడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి శంకుస్థాపన చేస్తూ ప్రశంసించారు. ఈ సంస్థ నిర్మాణానికి ముప్పది లక్షల రూపాయల విలువగల యంత్ర సామగ్రిని సోవియట్ అందజేస్తున్నది.

ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న సోవియట్ ప్రభుత్వ ప్రతినిధి వర్గం కూడా ఈ శంకుస్థాపనోత్సవంలో పాల్గొన్నారు.

ప్రధాని నెహ్రూ తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

మనం కలలుగన్న నవభారతం నేడు మనకళ్ళ ఎదుట రూపొందుతూండడం ఊహాగానం ఏమీకాదు. భవిష్యత్ భారతానికి ఈనాడు ...

సంస్థ వివరాలు

లోక్‌సభ్యుల మంత్రుల నిర్లక్ష్యం

స్పీకర్ మందలింపు

ఆంధ్రలో 53 సహకార వ్యవసాయ సంఘాలు

ద్వితీయ ప్రణాళికా కాలంలో నెలకొల్పినామని సహకారమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 11

ద్వితీయ ప్రణాళిక కాలంలో ఆంధ్రలో 15, తెలంగాణా ప్రాంతంలో 38 మొత్తం 53 సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పినామని సహకారశాఖ మంత్రి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ నంద పాటి నాగిరెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి పై సమాధానం యిచ్చారు.

నిష్ప్రయోజకరమైన భూసంస్కరణాల బిల్లు

శాసనసభలో శ్రీ కె. ఎల్. నరసింహారావు విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 11

ప్రభుత్వం తలపెట్టిన భూసంస్కరణాలు కాగితాల మీద చేసుకోవడానికేగాని గ్రామసీమలలో ప్రజానీకానికి మాత్రం ఏమీ ఉపయోగించవని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కె. ఎల్. నరసింహారావుగారు నిన్న శాసనసభలో విమర్శించారు.

అఖిలభారతసోషలిస్టుపార్టీతో ఆంధ్రశాఖ తెగతెంపులు

మొదట భూమిపంపకం

ఇరాక్ తిరుగుబాటుకి పశ్చిమ రాజ్యాల మద్దతు

మాస్కో రేడియో ఖండన

ప్రస్తుత పరిస్థితిపై బాగ్దాద్ రేడియో ప్రకటన

మద్యపానానికి అలవాటైన మంత్రులు

సోవియట్ ప్రతినిధి ముఖితినోవ్ ప్రసంగం

భూములను అన్యాక్రాంతం చేసినా చర్య తీసుకోరట

శాసనసభలో రెవెన్యూమంత్రి సమాధానం

విశాలాంధ్ర

గురువారం 12-3-1959

పంజాబ్ రైతుల సత్యాగ్రహం

రాష్ట్ర ప్రభుత్వం విధించిన అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా పంజాబ్ రైతులు నెలాపదిరోజుల నుంచి సత్యాగ్రహ పోరాటం సాగిస్తున్నారు. సత్యాగ్రహం ప్రారంభమైన ఫిబ్రవరి 2 వ తేదీనుండి నేటివరకు ప్రభుత్వం పదివేలమంది రైతులను అరెస్టు చేసింది. గ్రామసీమలలో దారుణమైన పోలీసు నిర్బంధ విధానం తాండవిస్తున్నది. పోలీసుల లాఠీచార్జి ఫలితంగాను, జైలు అధికారుల నిర్లక్ష్యంవల్లనూ ఇప్పటికప్పుడే ఇద్దరు సత్యాగ్రహులు మరణించారు.

భాక్రానంగల్ ప్రాజెక్టు నిర్మాణానికైన ఖర్చులో హెచ్చు భాగాన్ని పంజాబ్ రైతాంగంపై అభివృద్ధి పన్ను విధించుటద్వారా వసూలు చేయాలని ప్రభుత్వం సంకల్పించటంతో ఈ పోరాటం ప్రారంభమైంది.

[illegible]

...కాను విధించిన 101 కోట్ల అభివృద్ధి పన్నును 50 కోట్లకు, ఆ మిగతా 41 కోట్లను ప్రభుత్వం భరించవలసిందనీ, ... ప్రభుత్వం వ్యవహరించిందో ... రైతుసంఘం చేసిన నిర్మాణాత్మక సూచనలను నిష్పాక్షికంగా పరిశీలించి ప్రభుత్వం తన పథకాన్ని మొత్తం రద్దు చేసుకోవలసింది. అలాకాక, 41 కోట్ల మొత్తాన్ని బలవంతంగానైనా వసూలు చేయాలనే ఉద్దేశంతో ఆర్డినెన్సు జారీ చేసింది.

దాంతో పంజాబ్ రైతాంగమంతా ఒక్కుమ్మడి ఈ సమస్యను వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించింది. రోజుకు 50 మంది చొప్పున సత్యాగ్రహులు తాలూకా, జిల్లా కార్యాలయాలవద్ద సత్యాగ్రహం చేయసాగారు. గ్రామసీమలలో బ్రహ్మాండమైన ప్రజా ప్రదర్శనలు ప్రారంభమైనాయి. పన్నులు వసూలుచేయుటానికి నియమించబడిన పెక్కుమంది ఉద్యోగులుసైతం రైతుల పట్ల సానుభూతితో పన్ను వసూలును నిలుపుచేశారు.

[illegible]

పంజాబు రైతుల వీరోచిత పోరాటం

ఇతర రాష్ట్రాల ప్రజలందర్నీ సంఘీభావం ప్రదర్శించ వలసిందిగా శ్రీ అజయ్‌ఘోష్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 10

పంజాబు రైతులపై అక్కడి ప్రభుత్వం సాగిస్తున్న దారుణ హింసాకాండను ఖండిస్తూ ఇతర రాష్ట్రాల ప్రజలందరూ పంజాబు రైతులపట్ల తమ సంఘీభావాన్ని ప్రదర్శించాలని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్‌కుమార్‌ఘోష్ విజ్ఞప్తిచేస్తూ ఈ దిగువ ప్రకటన వెలువరించారు.

"పంజాబులో కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన అక్రమ అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా రైతులు సాగిస్తున్న వీరోచిత పోరాటాన్ని అణచడానికి అక్కడి కైరాన్ మంత్రివర్గం దారుణ నిర్బంధ విధానానికి ఒడిగట్టింది.

[illegible]

ఖండించవలసిందిగానూ, ఆ ప్రభుత్వం తన దమననీతిని మానుకొని, అరెస్టయిన సత్యాగ్రహులను విడుదలచేసి, అభివృద్ధి పన్నును ఉపసంహరించుకోవలసిందని డిమాండు చేయవలసిందిగానూ విజ్ఞప్తి చేస్తున్నాను.

"నిర్బంధ చర్యలద్వారా ప్రయోజనం ఏమీ ఉండదని గ్రహించవలసిందిగా పంజాబు ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిర్బంధ చర్యలన్నిటినీ ఉపసంహరించుకొని, రైతుల న్యాయమైన కోర్కెలను అంగీకరించవలసిందిగా ఆ ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

పత్రికా విలేఖరులు

ఆంధ్ర శాసనసభ స్పీకరు వివరణ

హైదరాబాద్, మార్చి 11

పత్రికావిలేఖరులను గురించి లోగడ తాను చేసిన ఒక ప్రకటనను ఆంధ్ర శాసనసభ స్పీకరు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు నేడు వివరించారు.

ఫిబ్రవరి 24 వ తేదీన ఒక సభ్యుడు అన్న మాటలపై ... వచ్చినప్పుడు దీన్ని గురించిన అధికార పూర్వకమైన సమాచారం, పత్రికలలో ప్రచురించబడినది అవసరమా? అని ఒక సభ్యుడు అడిగారు. అందుపై స్పీకరు మాట్లాడుతూ సభ్యుడు చెప్పిన దానినే తాను అధికారపూర్వకంగా తీసుకుంటాననీ, పత్రికావిలేఖరులు బాధ్యతారహితంగా ఉంటారు అన్నట్లే ... అని అన్నారు.

తాను అన్న ఈ మాటలు పత్రికావిలేఖరులకు చాలా బాధ కల్గించాయని ఆంధ్రప్రదేశ్ పత్రికారచయితల సంఘాధ్యక్షుడు తనకు వ్రాశారని స్పీకరు తెలియజేశారు.

[illegible]

పత్రికా రచయితల పట్ల అగౌరవ సూచకంగా ఉండాలన్న ఉద్దేశ్యం తన కెప్పుడూ లేదన్నారు.

అదే సమయంలో పత్రికలలో పడిన సమాచారంకంటె సభ్యుల అభిప్రాయాలకే ఎక్కువ విలువ ఇస్తామని స్పీకరు పునరుద్ఘాటించారు. (పి. టి.)

సింగరేణి గని కార్మికులకు గ్రాట్యుయిటీ పథకం

కార్మికుల ఆందోళనకు ఘన విజయం

కొత్తగూడెం, మార్చి 8

సింగరేణి కాలరీస్ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ సి. సత్యనారాయణగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

"సింగరేణి గని పనివారికి గ్రాట్యుయిటీ పథకాన్ని ప్రవేశపెట్టటానికి కంపెనీ మేనేజిమెంటువారు అంగీకరించారు. ఈ పథకం ఈ సంవత్సరం ప్రారంభం నుండే అమలులోకి వస్తుందని కూడా ప్రకటించారు. ఈ ప్రకటన చేస్తూ వారు, 1958 వ సంవత్సరంలో ఉత్పత్తి ఫలితాలు బాగా పుంజుకోవడంవల్లనే తాము ఈ పథకాన్ని అంగీకరించడానికి కారణమని చెప్పారు. ఈ గని 70 ఏండ్ల చరిత్రలోను మొట్టమొదటిసారిగా గత సంవత్సరమే 20 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడం జరిగిందని కూడా వారు ప్రకటనలో చెప్పారు. ద్వితీయ ప్రణాళికాంతానికి 30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని మేనేజిమెంటువారు ...

[illegible]

... తీవ్రపరచింది. తుదకు రాత్రి ప్రతిపాదన్ని కూడా ముందు పెట్టింది.

"కంపెనీ ఇప్పటికే లాభాలు సంపాదించిన దృష్ట్యా గ్రాట్యుయిటీ పథకాన్ని అమలుజరపవలసిందిగా మేనేజిమెంటును కోరుతూ ఇటీవలనే కార్మికసంఘాధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడైన శ్రీ టి. బి. విఠల్‌రావు ఒక ప్రకటన చేశారు. మేనేజిమెంటు ఈ పథకానికి అంగీకరించని పక్షంలో ఈ పథకాన్ని అమలు జరిపించుకొనుటకు కార్మికులు పోరాటానికి దిగవలసి వస్తుందని హెచ్చరించారు.

ఎట్టకేలకు మేనేజిమెంటువారు కార్మికుల కోర్కెను అంగీకరించారు. దేశంలోని ఏ యితర గని మేనేజిమెంటూ తీసుకోని యీ నిర్ణయాన్ని తీసుకొన్నందుకు కంపెనీ మేనేజిమెంటును అభినందిస్తున్నాము.

ఇల్లు అలకగానే పండుగ కాదు

"కాని ఈ సందర్భంలో ఒకటి స్పష్టం చేయాలిసివుంది. ఈ పథకాన్ని ప్రవేశపెట్టుతామని కేవలం ప్రకటించినంత మాత్రాన చాలదు. పథకానికి సంబంధించిన రూల్సును తయారు చేయడంలోకూడా ఇటువంటి ఔదార్య అవసరం.

"గ్రాట్యుయిటీ నిమిత్తం ప్రతి సంవత్సరం సర్వీసుకు జీతంలో ... లెక్కలోకి తీసుకోవాలని సింగరేణి గని కార్మికుల సంఘం కోరుతూంది. మేనేజిమెంటువారింతవరకూ ఈ పథకం యొక్క నిబంధనల్ని బయటపెట్టలేదు. అలాగే గ్రాట్యుయిటీక్రింద ఎంత మొత్తం చెల్లిస్తారో కూడా చెప్పలేదు. కార్మికుల న్యాయమైన కోర్కెల్ని సంతృప్తిపరచే విధంగా రూల్సును తయారు చేయడం మేనేజిమెంటు విధ్యుక్త ధర్మం. అప్పుడు మేనేజిమెంటు కోరుతున్న ఉత్పత్తి కార్యక్రమాల్లో కార్మికులు మరింత ఉత్సాహంతో పాల్గొనగలుగుతారు. కంపెనీ మానేజిమెంటు ఈ విషయాన్ని పరిశీలించి తగు విధంగా వ్యవహరిస్తారనే ఆశిస్తున్నాను."

"కార్మికులు తమ శక్తికొలది కృషి చేస్తారని మేనేజిమెంటుకు హామీ యిస్తున్నా"నని శ్రీ సత్యనారాయణగారు తమ ప్రకటనలో తెలిపారు.

కార్మికుల విజయం

"ఈ గ్రాట్యుయిటీ పథకాన్ని ప్రవేశపెట్టవలసిందిగా సింగరేణి గని కార్మికుల సంఘం చాలాకాలంగా ఆందోళన జరుపుతూ వస్తోంది. ఈవిషయంపై కార్మికసంఘం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక నివేదికలను ...

[illegible]

నిరుద్యోగ నివారణ

(1వ పేజీ తరువాయి)

ఇంకా ఉన్న శ్రీ నిర్మూలించాలన్నారు.

శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి (కాం): బంజరు భూములను పేదలకు పంచాలన్నారు.

శ్రీ జి. పరంధామయ్య (డెమో): గ్రామాల్లో వసూలు చేసిన పన్నులో కొంత ... గ్రామాలకు తిరిగి ఉండటంలేదన్నారు.

శ్రీ ఐ. ... రామకృష్ణారెడ్డి: (ప్రజా పార్టీ) ... అని అడిగాయనీ, యావత్తు ప్రభుత్వయంత్రం పరిపాలకవర్గ పార్టీకి, అందులో ఒక భాగానికి పనిముట్టుగా ఉపయోగించబడుతున్నదన్నారు.

శ్రీ జి. అనంతరెడ్డి (కమ్యూ): భూసంస్కరణల చట్టం వచ్చేలోగా భూమిలేని పేదలకు పంచేందుకు భూమి ఏమైనా మిగులుతుందా? అని అడిగారు. భూసంస్కరణల సెలెక్టు కమిటీ పరిశీలనలో ఉంది గనుక దాని నిక్కడ చర్చించ కూడదన్నారు. ఊట కాలువల నీటిలో వ్యవసాయం చేస్తున్న భూములపై నీటి పన్ను చాలా ఎక్కువగా ఉందన్నారు. దీనిని తగ్గించాలని అన్నారు. రెవెన్యూ ఉద్యోగులలో లంచగొండితనం విపరీతంగా ఉందన్నారు.

[illegible]

... సాయాన్ని కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టడమేనని అన్నారు.

శ్రీ జి. నారాయణ (కాం): అటవీ బంజరును సాగుదార్లకీయ్యాలన్నారు. హుజూరాబాద్ అడవిలో ఇటువంటి భూమి 50 వేల ఎకరాలుందన్నారు.

ప్రజాసేవకులకు విషంపెట్టి చంపాలని ఖమ్మంజిల్లా భూస్వాముల యత్నాలు

ప్రభుత్వం ఈ చర్యల్ని అరికట్టాలని జిల్లా కమ్యూనిస్టు సమితి హెచ్చరిక

(విశాలాంధ్ర విలేఖరి)

ఖమ్మంమెట్టు, మార్చి 9

ఖమ్మంజిల్లాలోని ప్రజాసేవకుల్ని విషంపెట్టి చంపాలని గ్రామాలలో వున్న భూస్వాములు, కాంగ్రెసువాదులు, ప్రయత్నిస్తున్నారు. ... కొంతకాలంగా ... పోతున్న తమపార్టీ పలుకుబడిని నిలబెట్టు...

... తేదీన గుమ్మడంపల్లి గ్రామంలో విషహారంకల్ల మియాఖాన్‌గారు ఆస్పత్రిలోవున్న సమయంలోనే ఆయన పంటకుప్పను దగ్ధంచేశారు. ఇలాంటి కుటిలపద్ధతులద్వారా ప్రజాసేవకులను ... కాంగ్రెసు నాయకులు, ...

[illegible]

భూములు కోల్పోయిన రక్షిత కౌలుదార్లకు నేటికీ ఖబ్జాహక్కులు కలిగించలేదు. వందలాది దరఖాస్తులు డిప్యూటీ కలెక్టర్ వద్ద మూలుగుతున్నాయి. దరఖాస్తులుపెట్టి మూడు సంవత్సరాలైనా వాటిపై తీర్పులిచ్చి ఖబ్జా యిప్పించడం ... జిల్లా కమ్యూనిస్టు సమితి నిరసిస్తున్నది. ఎట్టి ఆలస్యం లేకుండా భూములు కోల్పోయిన రక్షిత కౌలుదార్లకు ఖబ్జా హక్కులు కల్పించాలని కోరుతున్నది.

1956లో జిల్లాలో మిగులు భూస్వాములుగా ప్రకటించబడిన ...

[illegible]

... ఖమ్మం జిల్లాలో ఖబ్జా హక్కులు ...

హరిజనవాడలో 9 యిండ్లు దహనం

ఖమ్మం, మార్చి 8

ఖమ్మం తాలూకా చిన్నమండవ గ్రామంలో గతనెల 26 వ తేదీనాడు రాత్రిపూట హరిజనవాడలో నిప్పంటుకొని 9 యిండ్లు కాలిపోయినవి. ఇండ్లలోవున్న ధాన్యం, కంబళ్లు, మంచాలు, గుడ్డలు, కోళ్లు మొదలగు వున్న సామానంతా కాలిపోయింది. తక్షణం సహాయం చేయవలసిందిగా సాంఘిక సంక్షేమశాఖవారిని మేము కోరుతున్నాము.

నాగులవంచ గ్రామంలో

ఖమ్మం తాలూకా నాగులవంచ గ్రామంలో క్రితం నెల 25 వ తేదీన నిప్పంటుకొని మొత్తం 25 గడ్డివాములు తగల బడ్డాయి.

సమ్మెలలో సి. ఐ. డీల పాత్ర

హైదరాబాద్, మార్చి 10

... సీతారామ ... గని సమ్మె సందర్భంలో సి. ఐ. డీలు సమ్మెకు వ్యతిరేకంగా ప్రచారం చేశారా? అని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ... ప్రశ్నించగా ... సమాధానం ఇవ్వటం ... లేదన్నారు.

కంకరగుప్తం ఫిర్కు లేబర్ సొసైటీ

[illegible]

చేనేత కేంద్రాలలో చౌక డిపోలు

నెలకొల్పాలని చిత్తూరు జిల్లాలో 2 వేల మంది మహజర్లు

[illegible]

రెవెన్యూ మంత్రి ప్రసంగం

హైదరాబాద్, మార్చి 10

రెవెన్యూ, ఎక్సైజు, జిల్లాల పరిపాలన పద్దును రెవెన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నేడు శాసనసభ ఆమోదానికి ప్రవేశపెట్టారు. సహకార వ్యవసాయాభివృద్ధికి సమర్థవంతమైన సాగు ప్రమాణాలను నిర్ణయించేందుకు ఒక చట్టాన్ని ప్రభుత్వం తయారు చేయనున్నదని ఆయన తెలియజేశారు. నిజామాబాద్‌లో అప్పులను యిచ్చే విధానాన్ని సమగ్రంగా పరిశీలించడానికి కొందరు ఉద్యోగులను నియమించినట్లు ఆయన తెలియజేశారు.

పూర్వపు జమీందారీ ప్రాంతాలలో రైత్వారీ సెటిల్‌మెంట్ ప్రవేశపెట్టే లోగానే కొత్త ఇరిగేషన్ సౌకర్యాలు పొందే భూములకు అదనపు పన్ను విధించే ఉద్దేశ్యం ఉందనీ, ఇందుకై జమీందారీ రద్దుచట్టానికి ఒక సవరణ బిల్లును తయారుచేయవలసివుందని కూడా మంత్రి అన్నారు. జిల్లాల పరిపాలన గురించి మాట్లాడుతూ కృష్ణాజిల్లాలోని మునగాల పరగణాను 1959 ఏప్రిల్ 16 తేదీనుండి నల్లగొండ జిల్లాకు బదిలీ చేయడానికి నిశ్చయించినట్లు తెలియజేశారు.

మంథెన తాలూకాలో మహదేవపూర్ ప్రధాన కేంద్రంగా ఒక సబ్ తాలూకాను నిర్మించే ప్రతిపాదన పరిశీలనలో ఉందని అన్నారు.

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లోని ... రెవెన్యూ బోర్డుకు 11 లక్షల 6 వేలు, ఇరిగేషన్ ... 5 లక్షల 8 వేలు 1958-59 సంవత్సరానికి యిచ్చామని మంత్రి తెలియజేశారు. బడ్జెటులో కేటాయించినదానికన్న ఇవి అదనంగా కేటాయించామని అన్నారు. ...

పెంపెనీల పన్ను విషయమై శ్రీ దేశాయ్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 10

కొత్త బడ్జెటులో ప్రతిపాదించిన కంపెనీ పన్నుల విషయంలో అవకతవకలేమైనా ఉత్పన్నమవుతాయేమో పరిశీలిస్తామనీ, ప్రభుత్వపు రాబడులకు ... పక్షంలో ...

[illegible]

... అస్సాం బడ్జెటులో 74 లక్షలు మిగులు లోటు.

రేడియో

శుక్రవారం, మార్చి 13

విజయవాడ

ఉదయము: 6-30 సుప్రభాతము; 6-40 భక్తిరంజని; 7-0 తె. వా; 7-15 శ్రీ. తిరుమలాచార్యులు: వీణ (హైదరాబాద్ ఎ నుండి కలె); 7-40 'గాంధీ చెప్పు' (హైదరాబాద్ ఎ నుండి కలె); మధ్యాహ్నం: 12-30 అల్లంరాజు సోమేశ్వరరావు; 1-0 కార్మికులకు; 1-30 డి. వి. పలూస్కర్; 1-50 తె. వా; 3-0 మా. పా. విద్యార్థులకు; 3-30 స్త్రీలు కోరిన పాటలు; 3-45 ఉ. పా. విద్యార్థులకు (హైదరాబాద్ ఎ నుండి కలె); సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 విను-చిత్రవదే; 9-15 కర్తవ్యం నాటిక (హైదరాబాద్ ఎ నుండి కలె); 9-30 లలిత్ సంగీత్ (హైదరాబాద్ ఎ నుండి కలె); 9-50 అల్లంరాజు సోమేశ్వరరావు; 10-30 సమాప్తి.

హైదరాబాద్ - బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: శ్రీ. తిరుమలాచార్యులు: వీణ; 1-0 విజయవాడవలె; 1-50 తె. వా; 2-0 నిలయ విద్వాంసుడు; 2-20 నాదస్వరం; 2-50 వాద్యసంగీతం: కోరుపు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 కర్ణాటక సంగీత కచేరీ; 9-15 విజయవాడవలె, 9-30 లలిత్ సంగీత్; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, మార్చి 11
[మధ్యాహ్నం 1 గం॥ వరకు]

బంగారం ధరలు

తులము: పొన్నా	120	8	0
మూస	119	12	0
సవరను	77	8	0
వెండి: 100 తులములు	198	0	0
తులము	2	0	6

ధాన్యం ధరలు

24 నెంబరు	రు. 27	8	0
కంకసన్నాలు	25	8	0
12 నెంబరు	24	8	0
అక్కుళ్ళు	28	12	0
తిరుపు	24	0	0

బియ్యం ధరలు

24 నెంబరు	రు. 64	0	0
కంకసన్నాలు	60	0	0
12 నెంబరు	57	0	0
అక్కుళ్ళు	55	8	0
తిరుపు	56	0	0

అపరాల ధరలు

మినుములు 240 కిలో	54	0	0
కందులు 48/-	54	0	0
పల్లపెసలు (పుట్టిని)	54	0	0
పచ్చపెసలు 280	62	0	0
పచ్చపెసలు (పుట్టిని) 50/-	62	0	0
శెనగలు దేశవాళీ	63	0	0
,, (పంజాబ్)	59	0	0
ధనియాలు 26 వీసెలు 40/45	0	0	
ఉలవలు 3640-0	40	0	0
ఆముదాలు	42	8	0
పంచదార (పుయ్యూరు)	110	0	0
కొబ్బరినూనె డబ్బా	89	0	0
తెల్లబెల్లం మణుగు 6-0-0	6	8	0
బెల్లం మణుగు 5-0-0	7	0	0
మిర్చి ,, 17-0-0	20	0	0
నీరుల్లి ,, 1-7-0	2	8	0
చింతపండు ,, 6/-8	9	0	0
నువ్వులనూనె ,,	83	8	0
వేరుశనగపప్పు 177 కిలో			
జగ్గయ్యపేట	63	8	0
గోదాడ	63	8	0
నూనె మణుగు	18	0	0
కేక్ 160 కిలోలు	21	0	0
కొబ్బరికాయలు 1000	243	0	0
,, ,,	245	0	0
సంచులు 100	93	0	0
డిటో ఫార్వర్డు	84	0	0
తవుడు రెండో పట్టు	11	8	0
మొదటిపట్టు	12	8	0

మధ్య, తక్కువ గ్రేడుల పొగాకు

గుత్త విదేశీకంపెనీలచే కొనిపించాలని ఒంగోలు పొగాకు ఉత్పత్తిదార్ల మహాసభ విజ్ఞప్తి

ఒంగోలు, మార్చి 9

మధ్య, తక్కువ గ్రేడుల పొగాకును గుత్తవిదేశీ వ్యాపార కంపెనీలచే కొనిపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒంగోలు తాలూకా ఒంగోలు ప్రాంతీయ పొగాకు ఉత్పత్తిదార్ల మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ నేటి మధ్యాహ్నం శ్రీ మద్రిపూడి వెంకయ్యగారి అధ్యక్షతను ఒంగోలులో జరిగింది. ... తాలూకా ... శ్రీ ... సుబ్బయ్యగారు ప్రవేశపెట్టిన ఈ క్రింది తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

"ఒంగోలు తాలూకాలో ఈ సంవత్సరం అకాలవర్షాలవలన పొగాకు రైతులు నాశనమైన ... నేటి వరకు అనేక కష్టాలకు గురి అవుతున్నారు. ఈ స్థితిలో పొగాకు మార్కెట్టు అధ్వాన్నంగా వున్నది. ధరలు పడిపోయినవి. ... ఐ. ఎల్. టి. డి. మధ్య, తక్కువ గ్రేడులనవడు కొనడం లేదు.

ఈ సంవత్సరం తక్కువ గ్రేడుల సరుకు ... వుత్పత్తి అయ్యాయి. అందుచే ప్రభుత్వం గుత్త విదేశీ వ్యాపార కంపెనీలచే ... కొనిపించాలని ...

ఎస్.జి.టిల సప్లైలో పాఠశాలలన్నిటికి జీతాల నియమించాలి

నంద్యాల, మార్చి 8

ఎస్. జి. టి.ల సప్లైలో ... గ్రామ ... ఎలిమెంటరీ స్కూలు ... ఏప్రిల్ ... జీతాలు యివ్వలేదు. ... నుండి యింతవరకు జీతాలు యివ్వకుండా ... తాలూకా ఆఫీసు, ... అన్ని ఆఫీసు ... కాని, యీ గ్రామ ... ట్రైనింగ్ స్కూలులో యివ్వలేదు.

తుంపాల పంచాయితీ ఎన్నికలు

ఫ్యాక్టరీ కార్మికుల విజయం

తుంపాల, మార్చి 10

అనకాపల్లి తాలూకా తుంపాల పంచాయితీ ఎన్నికలు ఈ నెల 1వ తేదీన చాలా తీవ్రమైన పోటీలో జరిగాయి. తుంపాల పంచదార ఫ్యాక్టరీ ... నెంబర్లుగా ... వర్గానికి ... సహాయం చేశారు.

... ఎన్నికలలో ఫ్యాక్టరీ కార్మికులు ... మొత్తం పోటీచేసిన 7 స్థానాలలోనూ 6 స్థానాలు గెలుచుకున్నారు.

అవనిగడ్డలో శ్రీ నాగిరెడ్డిగారి బహిరంగసభ

అవనిగడ్డ, మార్చి 10

... ఈ నెల 17వ తేదీ రాత్రి 9 గంటలకు ... అవనిగడ్డలో బహిరంగ సభ వుంటుంది.

వృత్తిపన్ను 4 తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

విజయవాడ, మార్చి 10

నలుగురు రౌడీల అరెస్టు

విజయనగరం, మార్చి 8

విజయనగరం ... రౌడీలను అరెస్టుచేశారు. ... ఇంకా దర్యాప్తు జరుగుతున్నది.

అనకాపల్లిలో బ్యాంకు ఉద్యోగుల సభ

డా॥ గౌడ్ ప్రసంగం

అనకాపల్లి, మార్చి 9

అనకాపల్లిలోని ఆంధ్రాబ్యాంకు, సెంట్రల్ బ్యాంకు, ... బ్యాంకు, ఇండియన్ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు 60 మంది ... మార్చి 1వ తేదీ అనకాపల్లిలో ... సమావేశమయ్యారు. ...

"... ఆందోళన ... అంతా ... ఇది ఒక ఎత్తుగడ అన్నారు. ... అన్నారు.

బ్యాంకులు ప్రజల సౌకర్యాలకు గాని, పనివాళ్ళ సౌకర్యానికి గాని శ్రద్ధవహించటం లేదు. యజమానుల లాభాల కొరకే నడుస్తున్నాయి. అందుచేత అక్కడి లాభాన్ని ... నిర్ణయం ...

విశాఖపట్నంలో

విశాఖపట్నం, మార్చి 9

... ఆంధ్ర పర్యటన సందర్భంలో ఈ నెల 1వ తేదీన విశాఖపట్నానికి వచ్చారు. ... ఏర్పాటుచేయబడిన బ్యాంకు వుద్యోగుల సమావేశంలో ప్రసంగించారు. ... శ్రీ ... అధ్యక్షత వహించారు.

కార్యవర్గసభ్యులు

సభలు సమావేశాలు

గుంటూరు ... 16-3-59 ...

ఏ 18-3-59 శుక్రవారం ...

పట్టా ఇచ్చినా తొలగింపబడ్డ బంజరు సాగుదార్లు

ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని ప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం వినతి

..., మార్చి 10

ఆంధ్ర ప్రాంతంలో రాజకీయ బాధితులకు భూములు పంపిణీచేసి, పట్టా లిచ్చిన సందర్భాలలో ... తొలగించబడిన సాగుదార్లకు ప్రత్యామ్నాయ భూములు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం ... తీర్మానించారు.

1. ప్రస్తుతం సాగుదార్లుగా వున్న పేదల ... భూములనుండి ఏ కారణంతోను తొలగించరాదు.

2. ప్రస్తుతం సాగుదార్లుగా వుంటున్న పేద ప్రజలకు ... అవకాశం కల్పించాలి.

... ఈ సమావేశం కోరుతోంది.

ఇందుకు ... ప్రజా సంస్థలకు, వివిధ రాజకీయ పార్టీలకు, ప్రజాతంత్రవాదులకు యీ సమావేశం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నది.

భూసంస్కరణల వారోత్సవం:

గుంటూరు జిల్లాలో 500 గ్రామాలలో దళాల పర్యటన

గుంటూరు, మార్చి 5

భూ సంస్కరణల వారోత్సవం ... గుంటూరు జిల్లాలో 15 మంది ... 500 గ్రామాలలో పర్యటిస్తారు. ... 21, 22 తేదీలలో ...

గ్రామీణ ప్రాంతంలో ... ప్రజలు ... తీవ్ర అసంతృప్తి ...

ఈ కార్యక్రమం ద్వారా ... 27, 28 తేదీలలో ...

బంజరుభూములపై తీర్మానం

పాలకొండలో

పాలకొండ, మార్చి 8

టాటపల్లెం పరిశ్రమకు రక్షణ

శ్రీ కళా వెంకట్రావు వద్దకు రాయబారం

... మార్చి 5

... 17వ తేదీన ... మంత్రి శ్రీ కళా వెంకటరావుగారిని ...

బంటుమిల్లి బ్లాకులో

బంటుమిల్లి, మార్చి 5

భూసంస్కరణలు

హార్డీనిధి సేకరణ

..., మార్చి 8

... రు. 110 ...

ఈ సందర్భంలో మార్చి 2వ తేదీ రాత్రి 8 గంటలకు ... 2 వేల మంది ...

మున్నారు సమ్మెలో పోలీసుల ప్రవర్తన లోపరహితం

శ్రీ గోవిందమీనన్ నివేదికలో వెల్లడి

తిరువనంతపురం, మార్చి 10

మున్నారు తోట కార్మికుల సమ్మె సందర్భంలో, పోలీసులు అత్యాచారాలు చేశారన్న ఆరోపణలను విచారించి నివేదిక సమర్పించారు. శ్రీ ఎన్. గోవిందమీనన్ తన నివేదికలో తెలిపారు.

పంజాబ్ రైతుల పోరాటం

శ్రీ గోపాలన్ ప్రకటన

జలంధర్, మార్చి 10

భూములను లాక్కొంటున్నది!

హైదరాబాద్, మార్చి 11

పంటలకు నీరు, విద్యుత్ సరఫరా... ప్రభుత్వం తీసుకొంటున్న...

మంత్రి: అయితే ఆ పంట వేయడం మానివేస్తుంది.

శ్రీ రామచంద్రారెడ్డి: అక్కడ ఆ పంట ఒక్కటే పండుతుంది.

మంత్రి: భూములు లీజుకిస్తోంది.

డీసిల్ ఆయిల్ పై పన్ను

వ్యవసాయదారులకు మినహాయింపు విషయం పరిశీలిస్తామని శ్రీ దేశాయి

న్యూఢిల్లీ, మార్చి 10

వ్యవసాయదారులు ఉపయోగించే డీసిల్ ఆయిల్ పైన పన్ను మినహాయించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తుంది గాని, ఈ విషయంలో ఎటువంటి వాగ్దానం చేయడానికి ప్రస్తుతం తాను సిద్ధంగా లేనని ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ... సమాధానమిస్తూ అన్నారు.

బియ్యం కొనుగోలు

నివేదిక

అంగీకరించడం లేదని కేరళ ప్రభుత్వ ప్రకటన

తిరువనంతపురం, మార్చి 10

శాసనసభ్యుల ...

శ్రీ ... సూచన

హైదరాబాద్, మార్చి 11

గ్రామ పంచాయితీల కోసం ఆర్థిక సంస్థ

శ్రీ సంజీవయ్య వెల్లడి

హైదరాబాద్, మార్చి 10

కేరళలో బియ్యం ధరల నిర్ణయం

కేంద్రప్రభుత్వ ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 10

జహీరాబాద్ తాలూకాలో సర్‌ఛార్జీ, వ్యాపార పంటలపై పన్నులు నిలుపుచేయాలి

ప్రభుత్వానికి తాలూకా రైతు నాయకుల విజ్ఞప్తి

మెదక్, మార్చి 10

యజమాని - నౌకరు సిద్ధాంతాన్ని ప్రభుత్వం వదలాలి

శ్రీ వి. యల్. నరసింహం ప్రకటన

హైదరాబాద్, మార్చి 10

దుండగులచే గృహదహనం

చాపంట గ్రామంలో

ఆర్థికమంత్రితో ఉద్యోగుల సంప్రదింపులు

హైదరాబాద్, మార్చి 10

ఏలూరులో వైద్య కళాశాల స్థాపన

ఏలూరు, మార్చి 8

యూనివర్సిటీలకు గ్రాంట్లు తగ్గింపు

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి విమర్శ

హైదరాబాద్ ప్రభుత్వ హామీ

శాంతిభద్రతల రక్షణలో కార్మికుల పాత్ర

రష్యాలో 'ఐచ్ఛిక కార్మిక శాంతిభద్రత దళాల' ఏర్పాటు

మాస్కో, మార్చి 10

ఐ. ఎన్. టి. యు. సి. వారి గూండాగిరి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో

విజయపురి, మార్చి 8

ఆసియా - ఆఫ్రికా సంఘీభావ మహాసభ

ఇరాక్

షాపు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టం లోని లోపాలు

ఇరాక్ పరిస్థితులపై బ్రిటన్, టర్కీ, ఇరాన్ సమాలోచనలు

లండన్, మార్చి 10

ఇరాక్ పరిస్థితులను గురించి బ్రిటిష్ మంత్రివర్గం ... చర్చించింది.

... అన్నారు.

స్థానిక సంస్థల పద్దు ఆమోదం

హైదరాబాద్, మార్చి 11

స్థానిక సంస్థల పద్దుపై చర్చకు మంత్రి శ్రీ సంజీవయ్య సమాధానం చెప్పిన అనంతరం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ... ఒక కోత తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానం 39-130 ఓట్లతో నిరాకరించబడింది. పద్దును సభవారు ఆమోదించారు.